తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## నిజామాబాద్
గురువారం 15 ఫిబ్రవరి 2024 పేజీలు 8



## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అంకిత్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) అంకిత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా కొనసాగిన చిత్రామిశ్రా ను ఏటూరునాగారం ఐటీడీఏ పీ.ఓ గా బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో అక్కడ పనిచేసిన 2019 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారి అంకిత్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

## క్రీడామైదానం ఏర్పాటు చేయాలి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** జిల్లాలో అంతర్జాతీయ గుర్తింపు కలిగిన క్రీడాకారులు ఉన్న వారికి సరైన ప్రోత్సాహం లేక మరుగున పడుతున్నారని జిల్ల ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య అవేదన వ్యక్తం చేశారు.క్రీడా మైదానం కోసం ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీ అరవింద్ కు మెమొరాండం అందజేశారు. నగరం లోని పాత కలెక్టర్ వద్ద గల క్రీడా మైదానాన్ని అలాగే ఉంచుతూ అదనంగా కూల్చిన పాత కలెక్టర్ భావన స్థలాన్ని జోడిస్తూ నాలుగు లైన్ల వకర్ ట్రాక్ తో పాటు సింథటిక్ గ్రౌండ్ ఏర్పాటు చెయ్యాలని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య ఎంపీ అరవింద్ ను కోరారు.కళాభారతి పేరుతో భవనాన్ని కూల్చి వేశారని అదే విధంగా ప్రస్తుతం ఉన్న క్రీడా మైదానం ను సైతం ఏదో చేయాలని ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.దీనిపై స్పందించి క్రీడాకారులకు అండగా నిలవాలని ఎంపీ కో బొబ్బిలి నర్సయ్య విన్నవించారు.



## మాకు కల్లు మామ్లలు ఇప్పించండి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** గీత కార్మికులుగా పని చేసిన తమ భర్తలు చనిపోతే కోడుకులకు కల్లు మామ్లలు (పాల్లు) ఇవ్వడంలేదని,

మిగతా2లో..

### ఆరు గ్యారెంటీల అమలుకు
# అడుగులు వేయని ప్రభుత్వం

*ఆరు గ్యారెంటీల అమలుకు ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయలేదని, బడ్జెట్ లో మొత్తం ఆత్మస్తుతి, పరనిందలే ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. "సీఎం ప్రజావాణిని వినడం లేదు... ఢిల్లీవాణినే వింటున్నారు. ప్రజావాణికి ఒక్క రోజే హాజరైన సీఎం వారానికి 2 సార్లు ఢిల్లీకి పయనమవు తున్నారు." అని వ్యాఖ్యానించారు. పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ? అని ప్రశ్నించారు. 2024-25 మధ్యంతర బడ్జెట్ పై బుధవారం నాడు శాసన మండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడారు.*



**నిజామాబాదు , ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** కౌన్సిల్ ప్రతిష్టను, గౌరవ మర్యాదలను భంగపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము సభను స్థంభింపజేసినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశారో ముఖ్యమంత్రి చెప్పాలని కోరారు. రానున్న ఐదేళ్లకు పునాది వేసే బడ్జెట్ లో మొదటి ఏడాదే ప్రజలకు ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పలేకపోయిందని తప్పుబట్టారు. బడ్జెట్ మొత్తం ఆత్మస్తుతి, పరనిందలతో ఉందని విమర్శించారు. గత ప్రభుత్వంపై నిందలు వేయడం తప్పా ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో బడ్జెట్ లో చెప్పలేదని అన్నారు. ఖర్చులేని అంశాలు, వివాదాస్పద అంశాలు, పార్లమెంటు ఎన్నికల వరకు ఏ విధంగా కాలయాపన చేయాలన్న అంశాలు తప్పా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీల అమలుపై ఎక్కడా చెప్పలేదని వివరించారు. ఆరు గ్యారెంటీలు ఖురాన్, బైబిల్, భగవద్గీత అని ఎన్నికల సమయంలో

మిగతా2లో..

బడ్జెట్ లో మొత్తం ఆత్మస్తుతి, పరనిందలే

సీఎం ప్రజావాణిని వినడం లేదు... ఢిల్లీవాణినే వింటున్నారు

ప్రజావాణికి ఒక్క రోజే సీఎం హాజరు... వారానికి 2 సార్లు ఢిల్లీలో హాజరు

పాత పద్ధతులే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకు ?

కరెంటు కోతల వల్ల పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారు

బతుకమ్మ చీరల పంపిణీ ఉంటుందా ఉండదా ?

రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తారా లేదా?

రైతాంగానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన హామీల అమలు ప్రస్తావన ఏదీ ?

బడ్జెట్ పై చర్చలో పాల్గొని మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్పల్లి, వేల్పూర్, కమ్మర్పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వరుసగా బుధవారం సైతం సందర్శించారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) నిర్వహిస్తున్న

మిగతా2లో..

# ఆరు గ్యారెంటీల అమలుకు అడుగులు వేయని ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి..)
పదేపదే ముఖ్యమంత్రి ప్రచారం చేశారని, కానీ ఆ గ్యారెంటీల్లో 10 శాతం అంశాలు కూడా బడ్జెట్ లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి ప్రతినిత్యం ప్రజలను కలవాల్సిందే అన్న అపోహను కాంగ్రెస్ పార్టీ సృష్టించిందని, ఆ క్రమంలో ప్రజావాణి కార్యక్రమం పేరిట ప్రతి రోజు సీఎం ప్రజలను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించిందని, ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు గడిచినా సీఎం రేవంత్ రెడ్డి కేవలం ఒకరోజు మాత్రమే ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారని ఎత్తిచూపారు. ఇప్పుడు కేవలం ఐఏఎస్ అధికారులే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, గతంలో కేసీఆర్ ప్రభుత్వంలోనూ ఇదే తరహాలో నిర్వహించేవారని, మరి పాత పద్ధతినే కొనసాగించడానికి కొత్త ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. ప్రజావాణి వింటామని చెప్పి అధికారంలోకి వచ్చిన వాళ్లు ఢిల్లీవాణి వింటున్నారు తప్ప ప్రజావాణి వినడం లేదని ధ్వజమెత్తారు. ప్రజావాణికి సీఎం ఒక్కసారే వెళ్లారని, కానీ ఢిల్లీకి మాత్రం వారానికి రెండు సార్లు వెళ్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మన రాష్ట్రానికి వస్తే ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేసి ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు తెలంగాణ బస్సును పంపించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఖర్చు కోసం తెలంగాణ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఒక్క నిమిషం కూడా కరెంటు పోలేదని, ఇప్పుడు హైదరాబాద్ లోనే రోజుకు 3-4 గంటలు కరెంటు పోతుంటే పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ దిగజారిపోతున్నదని మండిపడ్డారు. గత రెండు నెలల్లో సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో ముగ్గురు ఆడబిడ్డలను ఆత్మహత్య చేసుకుంటే స్పందించడానికి సీఎంకు తీరిక లేదా అని నిలదీశారు. బడ్జెట్ లో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలంటే దాదాపు రూ. కోటి 36 లక్షల కోట్లు అవసరమవుతాయని అంచనా అని, కానీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కేవలం రూ. 53 వేల కోట్లు మాత్రమే అవసరమవుతాయని ప్రభుత్వం చెప్పిందని వివరించారు. మహాలక్ష్మీ పథకం కింద 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కోటి39 లక్షల మందికి మహాలక్ష్మీ మొత్తం పంపిణీ చేయాలంటే రూ. 49 వేల కోట్లు అవసరమవుతాయని, కాబట్టి ఈ అంశాన్ని ప్రభుత్వం బడ్జెట్ లో ప్రస్తావించలేదని ఎండగట్టారు. కళ్యాణ లక్ష్మీ కింద రూ. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఈ హామీని ఎప్పుడు అమల చేస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. 70 లక్షల మంది మహిళల పేరిట గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని, కేవలం మహిళల పేరిట ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇస్తారా లేదా పురుషుల పేరిట ఉన్న కనెక్షన్లకు కూడా ఇస్తారా అన్న అంశంపై స్పష్టత లేదన్నారు. నెలకు ఒక సిలిండర్ మాత్రమే రూ. 500 కు ఇస్తారా లేదా రెండు నెలలకు ఒకసారా అన్నది స్పష్టత లేదని చెప్పారు. ఏడాదిలో 12 సిలిండర్లకు సబ్సిడీ ఇస్తారని భావిస్తే రూ. 4200 కోట్లు అవసరమవుతాయని, కానీ ఈ మొత్తాన్ని బడ్జెట్ లో ఎక్కడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. వికలాంగులకు కూడా బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తును వినియోగించే రాష్ట్రంలో 95.23 లక్షల మీటర్లు ఉన్నాయని, రూ. 6 వేల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్ లో మాత్రమే చేర్చలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏటా కనీసం రూ. 20 వేల కోట్లు అవసరమవుతాయని, కానీ ఈ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తూ కేవలం రూ. 7 వేల కోట్లను మాత్రమే కేటాయించిందని తెలియజేశారు. అలాగే, 43 లక్షలకుపైగా మందికి ఇప్పటికే పెన్షన్లు అందుతున్నాయని, పెన్షన్ల మొత్తాన్ని పెంచుతామని చెప్పి ఇప్పటికీ పెంచలేదని, మరి పాత పెన్షన్లే ఇచ్చేదుంటే ఇక కొత్త ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలను బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి అమరవీరుడి కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగమిస్తామని చెప్పారని, నిరుద్యోగ భృతి, ప్రైవేటు రంగంలో 75 శాతం స్థానికులకు రిజర్వేషన్లు కల్పిస్తామని, ఆడబిడ్డలకు ఈ-స్కూటర్ల పంపిణీ, ఫీజు రియింబర్స్ మెంట్ వంటి హామీల అమలు దిశగా ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకేయలేదని అన్నారు. దామాషా ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లను 18 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ విధానపరంగా ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల స్థలంతో పాటు రూ. 6 లక్షలు ఇస్తామన్న హామీ, అసైండ్ భూముల హక్కుల పునరుద్ధరణ, మూడు చొప్పున ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు, ఐటీడీఏ ఏర్పాటు హామీలు ఏమయ్యాయని అడిగారు. సంత్ సేవాలాల్ జయంతి నాడు అధికారిక సెలవు ప్రకటించాలని కోరారు. మైనారిటీ మంత్రి లేకుండా ప్రభుత్వం నడవడం ఇది చరిత్రలో తొలిసారి అని స్పష్టం చేశారు. తక్షణమే మైనారిటీలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మైనారిటీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు.ఆరు నెలల్లో కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ కులగణన చేపట్టడం కోసం బడ్జెట్ లో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. కర్నాటక, బిహార్ లో కులగణన చేసినప్పుడు ఆ రాష్ట్రాలు దాదాపు రూ. 160 కోట్లు బడ్జెట్ లో చేర్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిధులు కేటాయించేదని తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత ఇస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం రూ. 8 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. బీసీలకు ఇచ్చిన ఇతర హామీలను నెరవేర్చేదిశగా ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తారా లేదా నిలిపివేస్తారా అని ప్రభుత్వాన్ని అడిగారు. కొనసాగించేది ఉంటే చేనేత కార్మికులకు ఇప్పటికే ఆర్డర్ ఇచ్చేదుండేదన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఏటా రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, రాష్ట్రంలో 52 లక్షల మంది ఉన్నారని, వారికి డబ్బులు ఇవ్వాలంటే రూ. 6240 కోట్లు అవసరమవుతాయని, అలాగే కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వాలంటే రూ. వెయ్యి కోట్లు, అంచనా వేశారు.

అయితే, మొత్తం వ్యవసాయ రంగానికి ప్రభుత్వం కేటాయించిందే రూ. 19746 కోట్లు అని చెప్పారు. వ్యవసాయానికి, ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేస్తామని చెప్పారని, ఇటీవల ప్రధానిని కలిసినప్పుడు ఎందుకు వినతి పత్రం అందించలేదని ప్రశ్నించారు. రైతు బీమా ఉందా లేదా ? బీమా మొత్తాన్ని కట్టరా లేదా ? అంతకు మించిన మంచి పథకాన్ని ఇస్తున్నారా లేదా ? అని అడిగారు. వరి, పత్తి, పసుపు వంటి పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు కనీస మద్దతు ధర కంటే తక్కువ వస్తానే బోనస్ ఇస్తామని మంత్రులు అంటున్నారని అన్నారు. 2014-23 వరకు తాము ఏం చేశామో చెబుతామని, 2004 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా చర్చ పెట్టాలని కోరారు. ఈ ప్రభుత్వానికి 100 రోజుల సమయం ఇస్తున్నామని, ఎలాగూ ప్రభుత్వం తప్పులు చేస్తుందని, ఆ తర్వాత తప్పులను ఎత్తిచూపిస్తామని స్పష్టం చేశారు. నీటి కేటాయింపులు చేయని పాపం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంగా దొరికిపోయిందని అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లో ఇంజనీర్లు తప్పు చేశారని... వారికి ఉరి తీయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ను తిట్టడం మానేసి కోతలు లేని విద్యుత్తును పంపిణీ చేయాలని సవాలు చేశారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)
విషయం విదితమే. ఈ మేరకు కలెక్టర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



## బాధ్యతలు చేపట్టిన డీఆర్డీఏ పీ.డీ సాయాగౌడ్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీ.ఆర్.డీ.ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ గా డీ.సాయాగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీ.ఆర్.డీ.ఏ అధికారులు, సిబ్బంది పీ.డీకి స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా పీ.డీ గా కొనసాగిన చందర్ రాథోడ్ బదిలీ కాగా, ఆయన స్థానంలో సాయాగౌడ్ కు ప్రభుత్వం పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకుపీ.డీ సాయాగౌడ్ బుధవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.



### షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా కామారెడ్డిలోనేడే మెగా రక్తదాన శిబిరం.

కామారెడ్డి, ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:
తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని న్యూ క్లాసిక్ గోల్డ్ ఫంక్షనల్ సిరిసిల్ల రోడ్డు లో ఏర్పాటు చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ పి వేదప్రకాశ్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 15 రోజులకు ఒకసారి ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని,రక్తం దొరకక చిన్నపిల్లలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని రక్తదాత ఇచ్చే ఒక యూనిట్ రక్తంతో 15 రోజులపాటు ఒక చిన్నారి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున రక్తదాతలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని,అభినందన జ్ఞాపికను మహమ్మద్ షబ్బీర్ అలీ గారు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్,కిరణ్, డాక్టర్ పుట్ల అనిల్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,రమణ,శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది

## మాకు కల్లు మామ్లాలు ఇప్పించండి

(మొదటిపేజీ తరువాయి..)
అధికారులు కలుగజేసుకొని మా నాన్ గౌడ కులస్తులకు మామ్లాలు ఇప్పించాలని చౌట్ పల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తులు కోరారు. బుదవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో సీపీని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాన్ గౌడ కులస్తులు అధ్యక్షుడు బానవత్ మోతిలాల్, శేఖర్ లు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా గీత చెట్లను నమ్ముకొని జివిస్తున్నామని, కాని ఎక్కువ సొసైటిలు (71) కలిగిన అధ్యక్షులు రాము, గీత కార్మికులుగా పనిచేసి చనిపోతే మా కోడుకులకు (కుటుంబాలకు) పాల్లు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎక్కువ సొసైటిలు ఉన్న వారు పాల్లు (మామ్లాలు) తీసుకుంటున్నారని, తక్కువ సొసైటిలు (40) ఉన్న వారి కోడుకులకు పాల్లు ఇవ్వడం లేదన్నారు. అదేమని పశ్నిస్తే వీడీసీ, సర్పంచ్ లను కలవమంటున్నారని తెలిపారు. బానవత్ లీలా మాట్లాడుతూ తన భర్త చనిపోయాడని, నా కోడుకులకు పాల్లు (మామ్లాలు) ఇవ్వడంలేదన్నారు. మా యందు దయలిచి మాకు కల్లు మామ్లాలు ఇప్పించాలన్నారు. సూరబాయి చిన్ను మాట్లాడుతూ తన భర్త ఇదూల్లు గీస్తుండేవాడని, ఇప్పుడు నా కోడుకులకు గీత చెట్లను ఇవ్వడంలేదని, గీత చెట్లను ఇప్పించాలన్నారు. గ్రామం నుంచి పదుల సంఖ్యలో నాన్ గౌడ కులస్తులు సీపీని కలసిన వారిలో ఉన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ బాన్సువాడ లో అక్షరాభ్యాస మహోత్సవము.



**కోటగిరి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి,**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బాన్సువాడ పాఠశాల నందు శారదా మాత సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో 71 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం గావించారు ముఖ్య వక్తగా గుడిమెట్ మహాదేవ స్వామి గారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి తన ప్రవచనాన్ని ఈ విధంగా ఇచ్చారు నేటి సమాజంలో మంచి పౌరులను తీర్చిదిద్దాలంటే బాల్యం నుండే మంచి సంస్కరణలు ఇవ్వాలి అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నాగుల గ్రామ వెంకన్న గుప్తా కార్యదర్శి సిర్నదత్తన్న గారు కోశాధికారి గుడాల నగేష్ గారు సమితి అధ్యక్షులు పాలేటి వెంకట్రావు గారు సమితి కార్యదర్శి బొప్పెడు భూమి రెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రతినిధి బెజగం సత్యనారాయణ పూర్వ విద్యార్థులు పోషకులు విద్యార్థిని విద్యార్థులు మాతాజీలు ఆచార్యులు పాల్గొనడం జరిగినది

## జల్లాపల్లి ఫారం గ్రామంలో నీ దుర్గామాత ఆలయంలో నీటి సమస్య తీర్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**కోటగిరి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి,**
బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుగు రవీందర్ రెడ్డి కి జిల్లా పల్లి ఫారం కాంగ్రెస్ అధ్యక్షులు యశ్వంత్ కార్యకర్తలు రవీందర్ కి జల్లా పల్లి ఫారం మా గ్రామంలో దుర్గామాత టెంపుల్ లో నీటి సమస్య ఉంది అని తెలియ చేసినాము వారు సానుకూలంగా స్పందించారు తర్వాత కొత్త పోతంగల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్, ఎలమంచిలి శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, రాథోడ్, వారికి కూడా తెలియపరిచినాము తెలియపరచడం ద్వారా వారు వెంటనే స్పందించి మా యొక్క దుర్గామాత వార్షికోత్సవం బుధవారం రోజున బోర్ బండి మోటార్ తో సహా పంపించి వసంత పంచమి వార్షికోత్సవం మాజీ జెడ్పిటిసి ప్రస్తుత పోతంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుపల శంకర్ కొబ్బరికాయ కొట్టి బోర్ బండి వేయడం జరిగింది దుర్గామాత ఆశీస్సులతో రెండు ఇంచుల నీళ్లు పడినాయి అడిగిన వెంటనే స్పందించి దుర్గామాత ఆలయంలో నీటి సౌకర్యం తీర్చినందుకు కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ రవీందర్ రెడ్డి కి మా తండా జల్లపల్లి ఫారం గ్రామ ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ నాయకుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





# ముగిసిన కబడ్డీ శిక్షణ శిబిరం..

**ముప్కాల్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:**
ముప్కాల్ మండల కేంద్రంలోని చైతన్య నెహ్రూ యువజన సంఘం క్రీడా మైదానంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 విభాగంలో బాల,బాలికలకు కబడ్డీ శిక్షణ పోటీలను నిర్వహించి 16 మంది చొప్పున (బాల,బాలికలు) క్రీడాకారులను ఎంపిక చేయడం ద్వారా శిక్షణ శిబిరం ముగిసిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్ బుధవారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులను సూర్యాపేటలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. ఇట్టి శిక్షణ శిబిరంలో పాల్గొన క్రీడాకారుల భోజన సౌకర్యార్థం ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్కు ముత్తెన్న తనవంతు ప్రయత్నంగా రూ.20 వేల రూపాయలను క్రీడా నిర్వహణ భాద్యులకు అందజేశారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.గంగాధర్, పీడీ రాజ్ కుమార్, రిటైర్డ్ టీచర్ అంజయ్య, కబడ్డీ సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..



## దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయండి తెలుగుదేశం పార్టీ పిలుపు



**కోటగిరి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి,**
కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈనెల 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను మరియు గ్రామీణ భారత బందును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది సిహెచ్ వి హనుమంతరావు తెలుగుదేశం శ్రేణులకు బుధవారం పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తున్న విషయాన్ని ఖండిస్తున్నట్లుగా ఆయన తెలిపారు వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలలో 100% వాటాను అమ్మి వేయడాన్ని తాము నిరసిస్తున్నట్లుగా ఆయన అన్నారు అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తేవటం అన్యాయం అని అన్నారు తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెచ్చి బడా కంపెనీలకు పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేసిందని అన్నారు కనీస వేతనంగా నెలకు 26000 గా నిర్ణయించటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం దుర్మార్గం అన్నారు కార్మికులకు గ్రామీణ ప్రాంత రైతు కూలీలకు మహిళలకు నష్టం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు గ్రామీణ భారత్ బంద్కు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు ఈ సందర్భంగా ఈ సమ్మెలో తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘాలు ప్రజాస్వామ్యవాదులు బందుకు సహకరించి కేంద్ర ప్రభుత్వ ధమనకాండను వ్యతిరేకరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు రైతులు వ్యవసాయ కార్మికులు మరియు అన్ని వర్గాలు సమ్మెకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి.



**కోటగిరి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి,**
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈనెల 16న నిర్వహించే సార్వత్రిక సమ్మె పోస్టర్లను బుధవారం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న సమ్మె నిర్వహిస్తున్నామని మండలంలోని కార్మికులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో 104 సంవత్సరాలుగా కార్మికుల పోరాడి సాధించుకున్న 44 చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేశారని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా, కనీస వేతనాలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు జరగకుండా, కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయకుండా, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించకుండా ప్రజలపై భారాలను మోపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యూటీ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు నేపథ్యంలో జరిగే సమ్మెలో కోటగిరి మండలంలోని కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి రాములు కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్, ఏఐటీయూసీ మండల నాయకులు నల్లగంగాధ ర్, బుడాల రాములు, పత్తి శంకర్, హనుమాన్లు, శివరాజు, మస్కుల గంగారం, భూమయ్య పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఎ కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:**
జిల్లా అడిషనల్ కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ కిరణ్ కుమార్ గారిని, అంకిత్ ను మరియు నూతనంగా డిఆర్డిఏ పీడీ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీ సాయ గౌడ్ ను కార్యాలయం వారి ఛాంబర్ నందు ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించి, సాదరంగా ఆహ్వానించిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ శ్రీ అలుక కిషన్ గారు,కో చైర్మన్ అమృత్ కుమార్ గారు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ గారు,టీజీవో జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి గారు, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పూల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ వసుమతి దేవి, మంజుల, దినేష్ బాబు,ఉమా కిరణ్ పాల్గొన్నారు.

## ఢిల్లీ రైతు ఉద్యమంలో కోటపాటి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14:**
ఢిల్లీ సరిహద్దుల్లో మోహరించి ఉన్న రైతులకు సంఘీభావం తెలియచేయడం కోసం కోటపాటి నరసింహం నాయుడు తెలంగాణ " పసుపు రైతుల సంఘం " అధ్యక్షుడిగా అదే విధంగా " దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా సంఘీభావం తెలియజేయడం కోసం వారు స్వయంగా ఈరోజు పోలీసు వలయాన్ని ఛేదించుకొని అనేక బస్సులు , ట్రాక్టర్లు అదేవిధంగా ఆటోలలో మారుకుంటూ అక్కడికి వెళ్లి సంఘీభావం తెలియజేశారు. ఇది పంజాబ్ హర్యానా బార్డర్ లోని సంగ్రూరు వద్ద మరియొక్క రైతు ఉద్యమంలో పాల్గొని తెలంగాణ తరఫున వాళ్లకు సంపూర్ణ మద్దతును తెలియజేశారు ..ముఖ్యంగా రైతులు చేస్తున్నటువంటి ఉద్యమం కనీసపు మద్దతు ధరల చట్టం వెంటనే పార్లమెంట్లో ప్రవేశపెట్టాలి. అదేవిధంగా %వీ ా% స్వామినాథన్ కమిషన్ ఇచ్చినటువంటి రికమండేషన్ ప్రకారము 50% శాతం అదనంగా మరి గిట్టుబాటు ధర చెల్లించే విధంగా చట్టం చేయాలి అదే విధంగా గతంలో రైతుల మీద పెట్టినటువంటి కేసులు ఉపసంహరించాలని మూడు ప్రధాన డిమాండ్ల కోసం ఈరోజు ఆందోళన జరుగుతుంది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక నిర్బంధాలు విధిస్తూ మరియొక్క ఈ రైతు ఉద్యమాన్ని చదరగొట్టే ప్రయత్నం చేస్తుంది కానీ రాజకీయాల అతీతంగా సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టి ఆందోళనలో ఈరోజు వేలాదిమంది ఒక ఈ యొక్క సంగ్రూరు వద్ద కు పంజాబీ నుంచి వచ్చినటువంటి రైతులు హర్యానా బార్డర్లో హర్యానాలో నిలిపివేశారు . హర్యానాలో బీజేపీ ప్రభుత్వం ఉంది కాబట్టి ఇక్కడే ఆపేశారు మేము ఈరోజు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది.

